***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 27 ఆగష్టు, 2018.

# అనంతపురం జిల్లాలో రైతులపై పోలీసుల దాడికి ఖండన

అనంతపురం జిల్లా పరిగి మండలం ఊటుకూరు గ్రామ చెరువుని కాపాడాలని కోరుతూ వచ్చిన రైతులపై దారుణంగా లాఠీచార్జి చేసి నాయకులను అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ ప్రాంతంలో కొత్తగా పెడుతున్న కియో ఫ్యాక్టరీకి అనుబంధంగా ప్లగ్గులు తయారు చేసే పరిశ్రమకు చెరువు శిఖం భూమి 26 ఎకరాలు చట్ట విరుద్ధంగా ఒక ప్రయివేటు కంపెనీకి కేటాయించారు. దీన్ని ఆ చెరువుక్రింద సాగులో ఉన్న రైతులు, చుట్టు ప్రక్కల గ్రామాల్లోని ప్రజలు మూకుమ్మడిగా పార్టీలకు, కులాలకతీతంగా వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని లెక్కచేయకుండా ప్రజాభిప్రాయాన్ని కాదని చట్ట విరుద్ధంగా స్థానిక ఎమ్మెల్యే బంధువుకి కేటాయించింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల చెరువుకు నీరు రాకుండా అడ్డగిస్తుంది. దానివల్ల చుట్టు ప్రక్కల 5 గ్రామాలకు సాగు, త్రాగు నీరు లేకుండా పోతుంది. ఫ్యాక్టరీ నిర్మిస్తున్న విషయం తెలుసుకున్న వందలాది మంది ప్రజలు దాన్ని వ్యతిరేకిస్తూ ఈ రోజు ఉదయం చెరువు దగ్గరకు చేరుకున్నారు. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి ప్రజల్ని బలవంతంగా ఎక్కడికక్కడ ఆపే ప్రయత్నం చేశారు. అయినా మహిళలు, యువకులు ముందుకు కదిలారు. మహిళలపై దారుణంగా లాఠీచార్జి చేసి కొట్టారు. 25 మంది మహిళలకు తీవ్రంగా గాయాలయ్యాయి. అనేకమంది యువకుల్ని స్టేషన్‌లో పెట్టి కొట్టారు. ఆడవాళ్ళు అని కూడా చూడకుండా బూతులు తిట్టారు. దీనికి నాయకత్వం వహిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు వి.వెంకటేశ్వర్లు, పి.పెద్దిరెడ్డి, యం.ఇంతియాజ్, పెద్దన్న, సుబ్బిరెడ్డి తదితరులతో పాటు 100 మందికి పైగా అరెస్టు చేసి హిందూపురం, పరిగి, లేపాక్షి స్టేషన్‌లలో పెట్టారు. పోలీసు, అధికార యంత్రాంగం ప్రజావాణిని పెడచెవిన పెట్టి ఫ్యాక్టరీ యజమాని కొమ్ముకాయటం దుర్మార్గం.

లాఠీచార్జీ, అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రజలపై నిర్బంధాన్ని వెంటనే ఆపేయాలి. అరెస్టు చేసిన ప్రజలను, నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. తక్షణం ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపేసి చెరువు సప్లై ఛానల్ శిఖాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తుశాయి.

**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(గుర్రం విజయకుమార్)**
సిపిఐ(యంఎల్)

**(కాటం నాగభూషణం)**
యంసిపిఐ(యు)

**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ